జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం 2 -11-2025 | పేజీలు: 16




## సోయా కొనుగోళ్లపై రైతులు ఆందోళన చెందవద్దు

**కలెక్టర్ అభిలాష అభినవ్.**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 1 ,( ప్రజాజ్యోతి ):** సోయా కొనుగోళ్లపై రైతులు ఆందోళన చెందవద్దనిచెంద వద్దని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోయా పంటను ప్రభుత్వం నిర్ణయించిన తేమ శాతం ప్రకారం కొనుగోలు చేస్తామని, రైతులు ఆ ప్రమాణాలకు అనుగుణంగా పంటను మార్కెట్‌యార్డుకు తీసుకు రావాలని సూచించారు. మండల స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు టోకెన్లు జారీ చేస్తున్నారని, ఆ టోకెన్ల ప్రకారం నిర్ణయించిన తేదీల్లోనే రైతులు తమ పంటను తీసుకురావాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా, పారదర్శకంగా జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని సోయా పంటను మొత్తంగా కొనుగోలు చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. పంట కొనుగోళ్లపై తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు.

# విజిలెన్స్ సంస్థ పనితీరును మెరుగుపరిచే సాధనం కావాలి

- ఎన్ఎండీసీ సీఎండీ అమితాభ్ ముఖర్జీ
- నిర్ణయాలు పారదర్శకంగా ఉంటే విజిలెన్స్ అవసరం ఉండదు
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇన్కమ్ ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ ప్రిన్సిపల్ డైరెక్టర్ రాజ్ గోపాల్ శర్మ
- సాంకేతికత వినియోగంతో అవినీతి నియంత్రణ
- సింగరేణి విశ్రాంత డైరెక్టర్ (పర్సనల్) డా.జి.ఎస్.జి. అయ్యంగార్
- సింగరేణి విజిలెన్స్ వారోత్సవాల్లో ప్రముఖుల సందేశాలు
- ఎన్ఎండీసీ సహకారంతో గ్లోబల్ మైనింగ్ లోకి ప్రవేశానికి సంసిద్ధం : సీఎండీ ఎన్.బలరామ్

5లో



## విభిన్న నేరాలకు పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తున్న కేటు గాళ్ల నిజస్వరూపం బట్టబయలు

**అమ్మాయిల గొంతు మార్చి ప్ర జలను మోసం చేస్తూ పట్టుబడ్డ నిందితుల దర్యాప్తులో కీలక నిజాలు**

- అమ్మాయిల ఫోటోలు చూపిస్తూ లివింగ్ రిలేషన్షిప్ అంటూ మోసం
- మోసం చేసిన డబ్బులతో ఖరీదైన మొబైల్ ఫోన్, బైకు కొనుగోలు
- ముఠాలో మరికొందరి సభ్యుల పాత్ర పై దర్యాప్తు
- నకిలీ క్షుద్ర పూజలు చేస్తూన మస్యలను దూరం చేస్తామని మోసం
- తవ్వేన కొద్ది నిజాలు బయటకు వస్తున్న తీరు
- మ్యారేజ్ బ్యూరో పేరుతో లివిం గ్ రిలేషన్షిప్ సరికొత్త మోసాలు
- ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి

9లో

## మాజీ మంత్రి హరీష్ రావుని పరామర్శించిన ఆదిలాబాద్ ఎంపీ జి నగేష్.

**బజార్ హత్నూర్, నవంబర్ 1(ప్రజా జ్యోతి): :** తెలంగాణ మాజీ మంత్రి, ఏంఎల్ఏ హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల స్వర్గస్థులయ్యారు. ఈ మేరకు ఆదిలాబాద్పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ శనివారం రోజు హైదరాబాద్‌లోని హరీష్ రావ్ నివాసంకు వెళ్లి ఆయనను పరామర్శించి సంతాపం ప్రకటించారు. ఆయన తండ్రి తన్నీర్ సత్య నారాయణ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎంపీ తో పాటు మరి కొంతమంది ఉన్నారు.



# సైనికులకు, దేశ ప్రధానికి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి

మంచిర్యాల ,1,నవంబర్ (ప్రజాజ్యోతి ): సైనికులకు, దేశ ప్రధానికి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు .భారతీయ జనతా పార్టీ మంచిర్యాల పట్టణ శాఖ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజు ఆధ్వర్యంలో సి ఎం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఆపరేషన్ సింధూర్ ని అవమానించే విధంగా దేశ ప్రధానిని అవమాన పరుస్తూ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిజెపి నాయకులు శనివారం దహనం చేశారు. ఈ సందర్భంగా అమీర్ శెట్టి రాజు, అశ్విన్ రెడ్డిలు మాట్లాడుతూ, దేశ మహిళల కుంకుమను తుడిచిన పాకిస్తాన్ గుండాలపై ఉగ్రవాదులపై భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ తో ప్రతి దాడి చేస్తే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ఎన్నికలలో దేశ గౌరవాన్ని సైనికుల త్యాగాలను అవమాన పరుస్తూ కేవలం ఒక వర్గం ఓట్లకు కొమ్ముగాస్తూ ఎన్నికల ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు తెలంగాణ లో ప్రజా పాలన అని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతగాని ఈ ముఖ్యమంత్రి దేశ ప్రధాని విమర్శించే స్థాయి కాదని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదన్నారు స్కాలర్షిప్ ల కోసం విద్యార్థి లోకమంతా ఎదురుచూస్తుందని, 2500 కోసం



మహిళలు ఎదురుచూస్తున్నారని, మెంద తుఫాను వల్ల నష్టపోయిన రైతులు నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్నారని ఇవన్నీ పట్టించుకోకుండా కేవలం ఓటు బ్యాంకు కోసం దేశ గౌరవాన్ని దేశ ప్రధాని సైనికుల పోరాటాన్ని కించపరచడమే ముఖ్యమంత్రి ఎజెండాగా పెట్టుకున్నారని బిజెపి నాయకులు విమర్శించారు.. ఇదేనా వారు చెప్పిన ప్రజా పాలన అని ప్రశ్నించారు. వెంటనే రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్రె లచ్చన్న , పట్టణ ప్రధాన కార్యదర్శి బింగి సత్యనారాయణ, , రాకేష్ రెన్వ్, రెడ్డి మల్ల అశోక్ , పచ్చ వెంకటేశ్వర్లు, కొండ వెంకటేష్, నస్పూర్ జోన్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, మల్యాల శ్రీనివాస్, కుమారస్వామి, మణికంఠ, రాజబాబు , కాసం శ్రీనివాస్, రవీందర్,రాజమౌళి సతీష్, సాయి కృష్ణ, వెంకటేష్,అందె శ్రీనివాస్, కావేటి మనిష్ తదితరులు పాల్గొన్నారు.

# రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి

**రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

మంచిర్యాల ప్రతినిధి నవంబర్1 ప్రజా జ్యోతి : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని, కేటగిరీ %ా% లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %దీ% లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %జ% లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ %ణ% లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. మొదట కేటగిరి %ా% జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా




నిర్ధారించుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి %జ%, క్యాటగిరి %ణ% లలోని ఓటర్లను కేటగిరి %ా% కు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ బి ఎల్ ఓ లు, బి ఎల్ ఓ సూపర్ వైజర్ల ద్వారా కేటగిరి ఓటరు జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించి కేటగిరి కేటగిరి కు అనుసంధానం చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండలాధికారి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రపూర్ హనుమాన్ ఆలయము లో సప్తాహ,మహోత్సవం..... భక్తులు..

చింతలమానేపల్లి:నవంబర్ 01,(ప్రజాజ్యోతి): కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం లోని రుద్రపూర్గ్రామం లోని హనుమాన్ దేవాలయంలో కార్తీక మాసంలో గ్రామ భక్తులు భక్తిశ్రద్ధలతో,ప్రతి సంవత్సరము,సప్తాహ మహోత్సవం నిర్వహిస్తు, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 2025అక్టోబర్ 30నుండి 2025నవంబర్ 6వరకు సప్తహమహోత్సవం నిర్వహిస్తామని, గత మూడు రోజులనుండి నిర్వహిస్తున్నామని, గ్రామ భక్తులుభక్తి శ్రద్ధలతో రాత్రింబవాళ్ళు భజనలు చేస్తూ,అఖండ దీపం వెలిగించి ఏడు రోజులు నిర్వహించి గ్రామం లోదేవుణ్ణి స్మరిస్తూ భక్తులుభక్తి మార్గం లో భక్తి శ్రద్ధలతో భజనపాటలుపడుతూ ఊరేగింపుగా,తిరిగి సప్తహ మహో త్సవము ముగింపు చేస్తారని, గ్రామంలో అందరు క్షేమంగా ఉండాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు సమామృద్ధిగా పండాలని, ప్రతి యేటా దేవాలయములో హరే రామా, హరే రామా, రామా నామ స్మరణతో,భక్తితో సప్తహమహోత్సవం నిర్వహిస్తూ, అన్నదాన కార్యక్రమం చేపడుతున్నామని, అద్యాత్మిక తో అని బాధలు తొలిగి పోయి శుఖ సంతోషంగా ఉండాలని,భక్తులు అన్నారు.



# అధికారులకు బదిలీలు ఉండవా!ఉన్నతాధికారుల నిర్లక్ష్యం!

మంచిర్యాల రూరల్ నవంబర్ 01 (ప్రజాజ్యోతి): మంచిర్యాల జిల్లాలోని రెవెన్యూ శాఖలో పలు మండలాలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు 2 సంవత్సరాలు కాలం గడిచిన అధికారులు అదే కుర్చీని పట్టుకొని వేలాడుతున్నారు. పీరియడ్ ముగిసిన ఈ అధికారులను వారిపై అధికారులు ఎందుకు బదిలీ చేయడం లేదని జవాబు లేని ప్రశ్నగా మారింది.మంచిర్యాల తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వర్తిస్తున్న అధికారి అసెంబ్లీ ఎన్నికల ముందు జరిగిన బదిలీల్లో భాగంగా మంచిర్యాల తహసీల్దార్ కార్యాలయంలో విధుల్లో చేరారు.ఆ అధికారి విధుల్లో చేరి రెండు సంవత్సరాల కాలం గడిచిన వారిని ఎందుకు బదిలీ చేయలేదో పై అధికారులకే తెలియాలి.మందమర్రి తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఒక ఏడాది పైనే కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు.వీరు ప్రజలకు అందుబాటులో ఉండరని భూభారతిలో జరిగే రిజిస్ట్రేషన్లకు సంబంధించిన భూములను ఎంక్వయిరీ చేయడానికి మొగ్గుచూపుతున్నారు తప్పితే, ప్రజలకు కార్యాలయం నుండి పొందే కుల ధ్రువీకరణ, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, ఆర్డిఓ కి రిపోర్ట్ ద్వారా సమర్పించే బర్త్ సర్టిఫికెట్ పరిశీలన,డెత్ సర్టిఫికెట్ పరిశీలనలో తీవ్ర జాప్యం చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు.చెన్నూర్ మండలంలో తహసీల్దార్ గా విధులు నిర్వర్తిస్తున్న అధికారి సైతం విధుల్లో చేరి 2 సంవత్సరాల కాలం పూర్తయిందని సమాచారం.ఇదే కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ గా విధులు నిర్వర్తిస్తున్న అధికారి ఒకే కార్యాలయంలో రెండు సంవత్సరాల కాలం నుండి ఇక్కడే విధులు నిర్వర్తిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఒకే అధికారి సంవత్సరాల తరబడి ఒకే మండలంలో విధులు నిర్వర్తించడం వలన కొంత అవినీతికి పాల్పడే అవకాశం ఉంటుందని రెవెన్యూ నిపుణుల అంచనా.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పీరియడ్ నిండిన అధికారులను బదిలీ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

# సీఎంపిఎఫ్ యాప్ మీద అవగాహన కల్పించి సులభతరం చేయాలి

మంచిర్యాల ,1,నవంబర్ (ప్రజాజ్యోతి ): సీఎంపిఎఫ్ యాప్ మీద అవగాహన కల్పించాలని , సులభతరం చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ లు డిమాండ్ చేశారు. సంఘం సమావేశం లో శనివారం మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులకు సౌకర్యార్థం కోసం ఎస్.సిపిఎల్ ఆన్ రోల్ ఎంప్లాయిస్ లాగిన్ యాప్ ను ఏర్పాటు చేశారని. ఈ యాప్ లో ఉద్యోగి పర్సనల్ రికార్డు, డిపెండెంట్ వివరాలు, లీవులు, రోజువారి అటెండెన్స్ , నామిని డీటేయిల్స్, నెలవారి పేమెంట్ స్లిప్పులు తదితర వివరాలను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ మధ్యకాలంలో ఈ యాప్ (పేజీ)లో నుంచి మూడు ఆప్షన్లను అనగా 1. డే-వైస్ అటెండెన్స్, 2. లీవ్స్ బ్యాలెన్స్,3. లీవ్స్ అవైల్డ్. అనే ఈ మూడు ఆప్షన్స్ లను ఎలాంటి సమాచారం లేకుండా యాజమాన్యం తీసివేయటం జరిగిందన్నారు .ఒక ప్రక్కన విజిలెన్స్ వారోత్సవాలని యాజమాన్యం ఉత్సవాలు జరుపుతూ ఉద్యోగులకు చాలా పారదర్శకమైన సమాచారాన్ని అందిస్తున్నామని గొప్పగా తెలియజేస్తూ, సింగరేణి వ్యాప్తంగా పేపర్ లెస్ సమాచారాన్ని తగ్గిస్తూ, డిజిటలైజేషన్ చేస్తున్నామని గొప్పగా చెప్తున్నా యాజమాన్యం ఉద్యోగులకు అవసరం నిమిత్తం అందుబాటులో ఉండే ఇలాంటి సేవలను నిలిపివేయటంలో మర్మమేమిటో తెలియజేయాలని, అదేవిధంగా తిరిగి మళ్లీ ఈ మూడు ఆప్షన్స్ ని కంపెనీ వారు లాగిన్ పేజీలో ఆడ్ చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య మాజీ ఉపాధ్యక్షులు పెట్టం లక్ష్మణ్, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అన్వేష్ రెడ్డి, గడ్డం వెంకట్ రెడ్డి, ఎండిలాల పాల్గొన్నారు.



# సదరం శిబిరాన్ని పారదర్శకంగా నిర్వహించాలి


.జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య

మంచిర్యాల ప్రతినిధి నవంబర్1 ప్రజా జ్యోతి: దివ్యాంగుల నూతన ధ్రువపత్రాలు, పునరుద్ధరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కొనసాగుతున్న సదరం శిబిరాన్ని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, ఆర్. ఎం. ఓ. డా. సుధీర్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 1, 3, 4, 6, 7, 10, 11, 12, 13, 14 తేదీలలో లోకో మోటార్/ఆర్థో, 17, 18 తేదీలలో వినికిడి లోపం సంబంధించి ప్రతిరోజు 75 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గతంలో మీ- సేవ కేంద్రాలలో అక్టోబర్ 20వ తేదీ వరకు నూతనంగా నమోదు చేసుకున్న లోకో మోటార్/ఆర్థో, వినికిడి లోపం అభ్యర్థులు సంబంధిత పత్రాలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం బదిలీలలో శిబిరాలను నిర్వహించాలని, క్యాంపు నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డా.రాజేష్, డి.పి.ఎం. అన్నాజీ, ఎ.పి.ఎం. రాజ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి మొక్కలతో కెరమేరి రైతు పట్టుబాటు

ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్ : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమేరి మండలంలో పోలీసులు అక్రమ గంజాయి సాగుపై దాడి నిర్వహించారు. కెరమేరి మండలంలోని లిపద్మావతి గ్రామం (అంతాపూర్ గ్రామపంచాయతి పరిధి)లిలో గంజాయి సాగు జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు, జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ (ఐ పి ఎస్ ), ఆసిఫాబాద్ ఎఎస్పీ చిత్తరంజన్ (ఐ పి ఎస్) గార్ల ఆదేశాలపై కెరమేరి ఎస్సై మధుకర్ తన సిబ్బందితో శుక్రవారం తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో అక్రె విశ్వనాథ్ (55), తండ్రి సంబాజీ, పద్మావతి గ్రామ నివాసి వద్ద 5 గంజాయి మొక్కలు లభ్యమయ్యాయి. పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన మొక్కల అంచనా మార్కెట్ విలువ రూ.50,000గా ఉంది. ఈ ఘటనపై నిందితుడిపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు



ఎస్సై మధుకర్ తెలిపారు. జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించేందుకు కఠిన చర్యలు కొనసాగిస్తామని ఎస్సై మధుకర్ గారు హెచ్చరించారు.

# భారత దేశ తొలి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

సిర్పూర్ (టి) నవంబర్ 1, ప్రజా జ్యోతి న్యూస్: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలో ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో భారతదేశపు తొలి హెూం మంత్రి సర్దార్ వల్ల భాయ్ పటేల్ జయం తిని పురస్క రించుకొని జాతీయ ఐక్యత దినోత్సవ సందర్భంగా పోలీస్ సిబ్బంది, గ్రామస్తులతో కలిసి పోలీస్ స్టేషన్ నుండి పెద్ద బండ గ్రామం వరకు టూ కే రన్ కార్యక్రమం నిర్వహించారు.అనం తరం ఎస్సై సురేష్ మాట్లాడుతూ! జాతీయ ఐక్యతా కొరకు టు కే రన్ కార్యక్రమం నిర్వహించామని అన్నారు.ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. భారతదేశ తొలి హెూం మంత్రి అయిన సర్దార్ వల్ల భాయ్ పటేల్ జయంతి ముఖ్య ఉద్దేశం దేశ ఐక్యత,సమగ్రత, సఖ్యత అనే విలువలను ప్రజల్లో నాటడమేనని అన్నారు.భారత దేశపు ఇనుప మనిషి, దేశ తొలి హెూం మంత్రి అయిన సర్దార్ వల్ల భభాయ్



పటేల్ భారత స్వాతంత్ర్యం అనంతరం 560కు పైగా సంస్థానాలను భారతదేశంలో విలీనంచేసి దేశఐక్యతకు పునాది వేసి పాటుపడాలని అన్నారు.దేశ సమగ్రత, సామాజిక సఖ్యతను బలపరుస్తాయని అన్నారు.ప్రతి పౌరుడు దేశ ఐక్యత,సమగ్రత పట్ల కట్టుబడి ఉండాలని పిలుపు నిచ్చారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలైన ఐక్యత,సమగ్రత పట్ల నిబద్ధతతో కొనసాగాలని ప్రతిజ్ఞ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యువత,ప్రజలు,సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# పంట దిగుబడి సరిగా లేదని మనస్థాపంతో పురుగుల మందు సేవించి మరణించిన పిట్టల కిష్టయ్య

భార్య దుర్గమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ సురేష్

సిర్పూర్ (టి) నవంబర్ 1, ప్రజా జ్యోతి న్యూస్: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని చింతకుంట గ్రామానికి చెందిన పిట్టల కృష్ణయ్య వయసు (64) నిన్న సాయంత్రం 6 గంటలకు పురుగుల మందు సేవించి మరణించాడు.పంట దిగుబడి సరిగా లేని కారణంగా మనస్తాపం తో ఈ దుర్ఘటనకు పాల్పడ్డాడని చ కృష్ణయ్య భార్య దుర్గమ్మ పోలీసు స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేర కు ఎస్సై సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ప్రకటనలో తెలిపారు.



# మంచిర్యాల లో బహుజన్ సమాజ్ పార్టీలో చేరికలు

మంచిర్యాల ,1,నవంబర్ (ప్రజాజ్యోతి ): మంచిర్యాల జిల్లా వివిధ నియోజకవర్గాలకు చెందిన పలువురు యువకులు శనివారం బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. జిల్లా కేంద్రం లోని చార్వాక ట్రస్ట్ ప్రాంగణం లో జరిగిన పార్టీ సమావేశం లో. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు కాదాసి రవీందర్ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ పలువురికి కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, ఇంటింటికి బహుజన సమాజ్ పార్టీని తీసుకుపోతున్నామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయబావుట ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు కాదాసి రవీందర్, మంచిర్యాల జిల్లా ఇన్చార్జిలు దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, జిల్లా నాయకులు బూడిద మల్లేష్, ఎన్ రెడ్డి తిరుపతి, మందమర్రి పట్టణ అధ్యక్షులు గాజుల శంకర్ లు పాల్గొన్నారు. నూతన ఇంచార్జి నాగుల కిరణ్ బాబు ఆధ్వర్యంలో బొల్లి నరేష్, లింగంపల్లి రాజేష్, గడ్డం రాజన్న, కన్నం రవి, తోటపల్లి రవి, చిలుముల గణేష్ తదితరులు నూతనంగా పార్టీ లో చేరారు.

# క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

మాజీ కౌన్సిలర్ బొలిశెట్టి కిషన్



మంచిర్యాల ,1,నవంబర్ (ప్రజాజ్యోతి ): క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మాజీ కౌన్సిలర్ బొలిశెట్టి కిషన్ అన్నారు. మంచిర్యాల పట్టణం శనివారం పాత మంచిర్యాల మున్సిపల్ క్రీడా ప్రాంగణంలో క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. క్రీడాస్ఫూర్తితో పోటీలు నిర్వహించుకోవాలని క్రీడాకారులకు సూచించారు. క్రీడలను ప్రోత్సహించే విధంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు స్టేడియం నిర్మాణం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొండలరావు, వార్డ్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల మల్లేష్, సీనియర్ క్రీడాకారుడు అంబ్రోస్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల్ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆర్థిక సహాయం

మంచిర్యాల ,1,నవంబర్ (ప్రజాజ్యోతి ): నగరపాలక సంస్థ మంచిర్యాల్ పారిశుద్ధ విభాగంలో పనిచేస్తున్న గుడిపేట్ కి చెందిన రామెల్ల అర్జయ్య సతీమణి రామిల్ల లక్ష్మి గత నెల 20 న మరణించడం జరిగింది. కావున విలిన గ్రామాలైనటువంటి కార్మికులు ఆ కుటుంబానికి ఏదైనా సాయం చేయాలన్న ఉద్దేశం తో శుక్రవారం గౌరవాధ్యక్షులు సుధమల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో 25వేల నగదు , క్వింటల్ నర రైస్ ఇచ్చారు . ఈ రూపాయలను మంచిర్యాల్ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు సుధమల్ల హరికృష్ణ గారి ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి చేయూతన అందించిన కార్మికులకు ప్రతి ఒక్కరికి మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు .



# బీసీ జేఏసీ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయండి

**జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ రూప్నర్ రమేష్**

**ఆసిఫాబాద్ టౌన్ నవంబర్ 01 ప్రజా జ్యోతి:** అక్టోబర్ 18న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించినటువంటి బీసీ బంద్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విజయవంతం అయిందని దీని కీర్తి ప్రతి ఒక్క బీసీ జేఏసీ ప్రతినిధులకు కుల సంఘాల నాయకులకు చెందుతుందని బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ రూపున రమేష్ అన్నారు జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రేపు హైదరాబాదులోని బంజారాహిల్స్ కళింగ భవన్ లో జరిగే బీసీ జేఏసీ విస్తృతస్థాయి సమావేశానికి జిల్లా నుండి బీసీ జేఏసీ నాయకులు, కుల సంఘాల, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు ఈ సమావేశంలో రానున్న రోజుల్లో 42% రిజర్వేషన్ సాధించేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా కోఆర్డినేటర్ ఆవిడపు ప్రణయ్ కుమార్, బీసీ జేఏసీ నాయకులు కోట వెంకన్న, బొట్టుపల్లి ప్రశాంత్, సిరికొండ సాయి కృష్ణ తదితరులు ఉన్నారు

# జనసంద్రమైన గూడెం గుట్ట

**-భారీగా తరలి వచ్చిన భక్తుల**

**-వ్రతాలు ఆచరించిన 600 మంది దంపతులు**

**దండేపల్లి,నవంబర్ 1(ప్రజాజ్యోతి):** తెలంగాణ అన్నవరంగ ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో శనివారం భక్తులు భారీగా తరలివచ్చారు. కార్తీక మాసం ఏకాదశి కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో మార్మోగింది.ముందుగా పక్కనే ఉన్న గోదావరి నదిలో స్నానం ఆచరించి గుట్టకు వచ్చి మొక్కును చెల్లించుకున్నారు. సుమారు 600 మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతన్ని ఆచరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు దీప దానాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు నిర్వహించారు.





# సిర్పూర్(టి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించిన మొహ మ్మద్ షోహేబ్ హుస్సేన్ పదవి విరమణ

**ఆర్థిక శుభకాంక్షలు తెలిపి హెడ్మాస్టర్ తల సాంబశివుడు సాంబశివుడు**



**సిర్పూర్ (టి) నవంబర్1, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు మొహమ్మద్ షోహేబ్ హుస్సేన్ ఈరోజు పదవి విరమణ పొందారు. వీరి పదవి విరమణ వేడుకలను ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించిన హెడ్మాస్టర్ చింతల సదాశివుడు అనంతరం రిటైర్డ్ అయిన మొహమ్మద్ షోయబ్ హుస్సేన్ కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు తినిపించి జ్ఞాపిక పీట అందించి శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.అనంతరం ఉపా ధ్యాయులతో కలిసి ప్రధానోపా ధ్యాయులు చింతల సదాశివుడు మాట్లాడుతూ! విరమణ అనేది ప్రతి ఒక్కరికి సహజమని ఏదో ఒక రోజు పదవి విరమణ ఉం టుందని అందులో భాగంగానే ఈరోజు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ మొహమ్మద్ శోహేబ్ హుస్సేన్ పదవి విరమణ చేశారని అన్నారు. నేటి వరకు ఉపాధ్యాయుడిగా విధులు నిర్వ హించిన మొహమ్మద్ షోయబ్ హుస్సేన్ తన వృత్తిని పారదర్శ కతతో జవాబుదారితనంతో తన జీవితాన్ని పిల్లలకు అంకితం చేస్తూ ఎనలేని సేవలు అందించా రని వారి సేవలను కొనియాడు తూ! ఈరోజు వారి పదవి విరమ ణ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. అదేవిధంగా వృత్తినే దైవంగా భావించి, వృత్తి ధర్మాన్ని త్రికరణ శుద్ధిగా పాటించి,నీతి నిజాయి తీగా,సేవా తత్పరతతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి, తేదీ 31-10-2025 రోజున పదవి విరమణ పొందుతున్న సిర్పూర్ (టి) జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఉపాధ్యాయులు మొహమ్మద్ షోహేబ్ హుస్సేన్ హార్దిక పదవి విరమణ శుభా కాంక్షలు, ప్రస్తుతం మాతో పాటు విధులు నిర్వహిస్తున్న షోహేబ్ హుస్సేన్ మా పాఠశాల నుండి వెళ్లిపోవడం బాధాకరమని, మా నుండి పదవి విరమణ చేసి వెళ్ళిపోతున్న వీరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

# తలండి శ్రావణి కుటుంబాన్ని ఆదుకోవాలి

**రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల పిలుపు.**



**కాగజ్ నగర్ రూరల్: నవంబర్1 (ప్రజా జ్యోతి)::** ఈరోజు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక యాదవ సంఘం యొక్క భవనంలో తలండి శ్రావణి కుటుంబాన్ని ఆదుకోవాలని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్. అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశ ఏర్పాట్లు చేశారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ కుమురం భీం జిల్లాలోని , దహెగాం మండలం, గెర్రె గ్రామానికి చెందిన ఆదివాసీ మహిళ తలండి శ్రావణి (21 సం") అదే గ్రామం బీసీ కులానికి చెందిన శివార్ల శేఖర్ లు 2024 అక్టోబర్ 10న బెల్లంపల్లిలో ప్రేమ వివాహం చేసుకున్నారు. శేఖర్ తండ్రి శివార్ల సత్తయ్య, వారి కుటుంబ సభ్యులు ఈ కులాంతర వివాహాన్ని అంగీకరించలేదు. దీనితో ఈ జంట శ్రావణి తండ్రి చెన్నయ్య ఇంట్లోనే కాపురం ఉంటున్నారు. ఈ నెల 18న ఉదయం 11 గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో శ్రావణి మామ శివార్ల సత్తయ్య వారి కుటుంబ సభ్యుల (శివార్ల కుమార్, శివార్ల కవిత) తో కలిసి 9 నెలల నిండు గర్భిణీ అని కూడా చూడకుండా శ్రావణి కడుపులో, మర్మాంగంలో కత్తితో పొడిచాడు. ప్రాణభయంతో పరుగెత్తిన శ్రావణిని వెంటాడి గొడ్డలితో తల నరికి నడి వీధిలో హత్య చేశాడు. బిడ్డకు జన్మ నివ్వకూడదనే తలంపుతోనే ఈ కుల దురహంకార హత్యకు పాల్పడ్డారు. ఈ ఘటనలో శ్రావణి భర్త శేఖర్ తో సహా హత్యకు పథకం పన్ని శ్రావణి తల్లిదండ్రులను ఉదయాన్నే పొలం పనుల పేరుతో బలవంతంగా వాహనంలో తీసుకెళ్ళాడు. ఈ కుల దురహంకార హత్య జరిగి 14 రోజులు గడుస్తున్నా జిల్లా కలెక్టర్ గానీ, ఎస్పీ గానీ ఆ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబానికి భరోసా కల్పించలేదు. ఈ నేపథ్యంలో ఈ నెల 25న నాతో పాటు, సి.ఐ.టి.యూ పార్టీ ప్రతినిధి బృందంతో వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించినట్టు తెలిపారు. శ్రావణిది ఇల్లు, భూమి లేని నిరుపేద కుటుంబం. తక్షణమే ఈ ఘటనపై విచారణ జరిపించి, శ్రావణి మామ శివార్ల సత్తయ్య, భర్త శివార్ల శేఖర్, మరియు కుటుంబ సభ్యులైన శివార్ల కుమార్, శివార్ల కవితలపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం తల్లీ, బిడ్డలను హత్య చేసిన కేసు నమోదు చేయాలి అని ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి 6 నెలల్లో శిక్షించి బాధిత కుటుంబానికి రు.25 లక్షల ఎక్స్గ్రేషియో, 5 ఎకరాల భూమితో పాటు, ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలి. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. అలాగే జిల్లా కలెక్టర్, ఎస్పీ వెంటనే ఆ గ్రామాన్ని సందర్శించి బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలి అని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు 140 పైగా కుల దురహంకార హత్యలు జరిగాయి. ఇవి ఇంకా కొనసాగే ప్రమాదకర పరిస్థితులున్నాయి. కావున ఇలాంటి దారుణాలను అరికట్టేందుకు ప్రభుత్వమే అవగాహన సదస్సులు నిర్వహిస్తూ, కుల, మతాంతర వివాహితుల రక్షణ చట్టం తీసుకరావాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్ణయిస్తూ ఈనెల 10వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందుముట్టడి చేపట్టాలని తీర్మానించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్. ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వినోద. అనిత.కోశాధికారి షాహిన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చాపిలే సాయికృష్ణ. పర్వత వినోద్ మున్నూరు కాపు సంఘం నాయకులు. నాగేశ్వరరావు పద్మశాలి సంఘం నాయకులు. ఇమామ్ ముద్దీన్ మైనార్టీ సంఘం నాయకులు. కూచిపూడి ఏసు కుమారు. క్రిస్టియన్ మైనార్టీ జేఏసీ నాయకులు. త్రిమూర్తి. సుధాకర్ పిఎస్ఎం జిల్లా నాయకులు. జయదేవ్ అబ్రహం విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు. భావన పెల్లి నరసయ్య. జాడి. మల్లయ్య కే.వి.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# కోల్ ఇండియా పరిధి లో కూడా గ్రాట్యుటీ గరిష్ట పరిమితిని 25 లక్షలకు పెంచాలి

**మంచిర్యాల ,1,నవంబర్ (ప్రజాజ్యోతి ):** కోల్ ఇండియా పరిధి లో కూడా గ్రాట్యుటీ గరిష్ట పరిమితిని 25 లక్షలకు పెంచాలని ఆల్ ఇండియా మైన్ వర్కర్స్ యూనియన్ ( బిఎంఎస్) ప్రధాన కార్యదర్శి సుజిత్ సింగ్ డిమాండ్ చేశారు . ఈ మేరకు ప్రధాన కార్యదర్శి సుజిత్ సింగ్ కోల్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ కం మేనేజింగ్ డైరెక్టర్ కు మెమోరాండం సమర్పించారు. ఇటీవల భారత ప్రభుత్వ రంగ సంస్థ స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ, సేల్ కంపెనీలో పనిచేస్తున్న అధికారులకు , అలాగే నాన్ ఆఫీసర్ రెగ్యులర్ ఉద్యోగుల గ్రాట్యుటీ మొత్తాన్ని 1, అక్టోబర్,2025 నుంచి 20 లక్షల నుంచి 25 లక్షలకు పెంచుతూ ఒక ఆర్డర్ లెటర్ జారీ చేసినట్లు ఆయన దృష్టికి తెచ్చారు. దాని ప్రకారం కోల్ ఇండియా లిమిటెడ్ కంపెనీ కూడా భారత ప్రభుత్వానికి చెందిన ప్రభుత్వ రంగ సంస్థ అని, ఈ సంస్థలో పనిచేస్తున్న బొగ్గు గనుల అధికారులు, ఉద్యోగులకు కూడా గ్రాట్యుటీ ని గరిష్ట పరిమితిని 20 నుంచి 25 లక్షలు పెంచాలని తాము డిమాండ్ చేస్తున్నామన్నారు. కావున స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తరహాలో కోల్ ఇండియా లిమిటెడ్ కంపెనీ అన్ని అనుబంధ కంపెనీల పని చేస్తున్న రెగ్యులర్ ఉద్యోగుల గ్రాఫిటీ మొత్తాన్ని పెంచడానికి త్వరగా ఆర్డర్ లెటర్ జారీ చేయాలని ఈ సందర్భంగా కోల్ ఇండియా చైర్మన్ కోరారు. భారతీయ మాస్దూర్ సంఘ కు అనుబంధం గా ఉన్న ఆల్ ఇండియా మైండ్ వర్కర్స్ యూనియన్ గ్రాట్యుటీ గరిష్ట పరిమితిని పెంచాలని డిమాండ్ చేస్తూ కోల్ ఇండియా చైర్మన్ కం మేనేజింగ్ డైరెక్టర్ కు ఒక మెమొరాండం ను సమర్పించింది కోల్ ఇండియా లిమిటెడ్ కూడా భారత ప్రభుత్వానికి చెందిన ప్రభుత్వ రంగ సంస్థ అని మెమోరంలో పేర్కొన్నారు. అందువల్ల స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ అనుసరించి కోల్ ఇండియా లిమిటెడ్ దాని అనుబంధ సంస్థలైన బీసీసీఎల్, సీసీసీఎల్, డబ్ల్యూ సిఎల్, ఎన్ సిసి ఎల్ రాష్ట్రాన్ని కేటాయించాలని ఆలిండియా మైండ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేస్తుందన్నారు ఉద్యోగుల ప్రయోజనాల దృష్ట్యాటూ మొత్తాన్ని పెంచుతూ యాజమాన్యం ఉత్తర్వులు జారేయాలి చేయాలని యూనియన్ కోల్ ఇండియా యజమాన్యాన్ని కోరింది. ఇది బొగ్గు గని కార్మికుల్లో కంపెనీ అభివృద్ధికి, ఉద్యోగులు శ్రద్ధగా పనిచేయడానికి ప్రోత్సహిస్తుందన్నారు. కోల్ ఇండియాలో పని చేస్తున్న దాదాపు 2 లక్షల 25వేల మందికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు . అధికారులు మరియు ఉద్యోగుల ప్రయోజనాల దృశ్య కోల్ ఇండియా సిఎండి ముందు ఒక డిమాండ్ ఉంచారు యాజమాన్యం దీనిని వెంటనే అమలు చేయాలని భారతీయ మజ్దూర్ సంఘ్ తో సంబంధం ఉన్న అధికారులు కూడా తెలిపారు ఈ డిమాండ్ కు పూర్తిగా మద్దతిస్తున్న భారతీయ మద్దూర్ సంఘ అధికారులు కేకేసింగ్, మాధవ్ సింగ్, ఉమెన్స్ సింగ్, మురారి తంతి, భూమిక్ మహతో , అయోధ్య మిశ్రా లు కోల్ ఇండియాలో గ్రాట్యుటీ గరిష్ట పరిమితిని 25 లక్షలకు పెంచాలని వెంటనే ఉత్తర జారీ చేయాలని డిమాండ్ చేశారు.

# విజిలెన్స్ సంస్థ పనితీరును మెరుగుపరిచే సాధనం కావాలి



**మంచిర్యాల ,1,నవంబర్ (ప్రజాజ్యోతి ):** ఏ సంస్థలోనైనా సరే విజిలెన్స్ శాఖ అన్నది సంస్థ పనితీరును, ఉద్యోగుల సమర్థతను మెరుగుపరిచే సాధనంగా ఉండాలని ఎన్ఎండీసీ సీఎండీ అమితాభ్ ముఖర్జీ అన్నారు. సింగరేణి భవన్ లో శనివారం సాయంత్రం జరిగిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లడారు. ఎవరూ లేని సమయంలో కూడా, ఎవరిపట్ల నైనా సరే పక్షపాత రహితంగా సేవలు అందించే వ్యక్తుల వల్లే సంస్థల పని సంస్కృతి మెరుగుపడుతుందని, అలాంటి సమగ్రత కలిగిన వారు పెద్ద సంఖ్యలో ఉంటే జాతి నిర్మాణం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. అదే సమయంలో సమయం, పరిస్థితి, ఫలితాలను అంచనా వేసి కొన్ని సందర్భాల్లో విచక్షణతో సత్వర నిర్ణయాలు తీసుకునే నాయకత్వాలు కూడా ప్రభుత్వ రంగ సంస్థలకు అవసరమన్నారు. నిబంధనల కన్నా నైతిక విలువలు గొప్పవని అభిప్రాయపడ్డారు. అలాగే అంతర్జాతీయ రంగంలోకి అడుగు పెట్టాలన్న లక్ష్యంతో సాగుతున్న సింగరేణి.. ఎన్ఎండీసీ భవిష్యత్ ప్రాజెక్టుల్లోనూ భాగస్వామిగా ఉండటానికి సంసిద్ధంగా ఉందని తెలిపారు. దీనిపై ఎన్ఎండీసీ సీఎండీ అమితాభ్ ముఖర్జీ స్పందిస్తూ, రానున్న రోజుల్లో బొగ్గు రంగంలో సింగరేణి సహకారాన్ని తాము తీసుకోవడానికి, అలాగే ఇతర మైనింగ్ రంగంలో సింగరేణిని భాగస్వామిగా చేసుకోవడంపై సానుకూలంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. పర్యావరణ పరిరక్షణలో సింగరేణి పాత్రను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. శనివారం ఉదయం జరిగిన విజిలెన్స్ అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇన్ కమ్ ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ వింగ్ ప్రిన్సిపల్ డైరెక్టర్ రాజ్ గోపాల్ శర్మ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యకలాపాలలో తగిన నిర్ణయాలను సమయానికి తీసుకోవడం అవసరమని, నిర్ణయాలు తీసుకునే ముందు సంబంధిత వర్గాల అభిప్రాయాలను తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యం అని అన్నారు. అలాగే మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో త్రిపుర రాష్ట్ర మాజీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, సింగరేణి మాజీ డైరెక్టర్(పర్సనల్) జి.ఎస్.జి.అయ్యంగార్ మాట్లాడుతూ, సంస్థ అవసరాలకు కొనుగోలు చేసే ప్రతీ వస్తువు విషయంలో పారదర్శక పద్ధతిని అవలంబిస్తే అవినీతిని కట్టడి చేయొచ్చని, ఈ ప్రొక్యూర్మెంట్ ను ప్రతీ సంస్థలోనూ కచ్చితంగా అమలు చేయాలన్నారు. అలాగే తన వృత్తి జీవితంలో ఎదురైన పలు సవాళ్లను, వాటిపై తాను స్పందించి పరిష్కరించిన వివరాలను కూలంకశంగా వివరించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షత వహించారు. సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్ మెంట్ మరియు చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# నేటి యువత దేశ భవిత



**కాగజ్ నగర్ రూరల్: నవంబర్1 (ప్రజా జ్యోతి):** ప్రస్తుతం దేశ రాజకీయాలు ప్రజా ప్రయోజనాల దిశగా కాకుండా వ్యక్తిపూజ, ఉన్మాదం, విభజన, విధ్వంసం, అవినీతి వైపు దారితీస్తున్నాయని ఆర్టీఐ చట్టం ఎస్ఆర్పి %డ% మాస్టర్ ట్రైనర్ రాంటెంకి కృష్ణ అభిప్రాయపడ్డారు. దేశ నిర్మాణ రాజకీయాలు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం యువత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. “మధ్యయుగాల రాజరిక భావాల రాజకీయాలు కొనసాగుతుండగా, మంచి సమాజ నిర్మాణానికి అవసరమైన మానవవాద రాజకీయాలు కనుమరుగై పోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించేది యువత మాత్రమే” అని ఆయన అన్నారు. కృష్ణ మాట్లాడుతూ, “మంచి సమాజం కోరే మానవవాదులు రాజకీయాలకు దూరంగా ఉంటే అవినీతి, అసమానతలు పెరుగుతాయి. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు రాజకీయాల్లో పాల్గొనడం అవసరం. రైతులు, విద్యార్థులు, యువజనులు, స్త్రీలు, కార్మికులు, పర్యావరణ ప్రేమికులు అందరూ రాజకీయాల నుండి దూరమైతే దేశ భవిష్యత్తు చీకటిలోకి జారిపోతుంది” అని హెచ్చరించారు. అంతేకాక, బుద్ధుడు, ఫూలే, మార్క్స్, పెరియార్, బాబాసాహెబ్ అంబేడ్కర్ల భావజాలం స్ఫూర్తిగా తీసుకుని మానవవాద రాజకీయాలు బలపరచాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. “కుల, మతాల ఆధారిత రాజకీయాలు సమాజాన్ని విడదీస్తాయి. కానీ మానవవాదం మనల్ని ఏకం చేస్తుంది. అందువల్ల మంచి సమాజ నిర్మాణం కోసం, ప్రజాస్వామ్య బలపరిచే దిశగా యువత ముందుకు రావాలి” అని రాంటెంకి కృష్ణ పిలుపునిచ్చారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో పలువురు చేరిక

**మంచిర్యాల ,1,నవంబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలో మత్స్యకారుల సంఘం కమ్యూనిటీ భవనంలో దెబ్బేటి శంకర్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో అన్ని వర్గాలకు సంబంధించిన వ్యక్తులు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు .. వారికి జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . పరాయి పార్టీ జెండాలను పక్కనబెట్టి, తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండాను గ్రామస్థాయిలో బలోపేతం చేసి రానున్న రోజుల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలో వచ్చేంతవరకు కృషి చేస్తామని చేరిన వారు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ధ్యక్షుడు మహేష్ వర్మ మాట్లాడుతూ, ప్రజలు చైతన్యం అయ్యారని, అగ్రవర్ణాల రాజకీయ పార్టీ నాయకుల మాటలు నమ్మే పరిస్థితి లేదని , తెలంగాణ రాజ్యాధికార పార్టీ, తీన్మార్ మల్లన్న తోనే మన రాజ్యాధికారం వస్తుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని , వచ్చేది బీసీల రాజ్యమే అని, 2028లో బీసీ ముఖ్యమంత్రి తీన్మార్ మల్లన్న అని స్పష్టం చేశారు.



# కౌటాల ఎస్సై డి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవ సందర్భంగా పాల్గొన్న సీఐ సంతోష్ కుమార్ యువత, ప్రజలు

**సిర్పూర్ (టి) అక్టోబర్ 01 నవంబర్, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని కౌటాల మండల ఎస్సై డి.చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో భారతదేశపు తొలి హోం మంత్రి సర్దార్ వల్ల భాయ్ పటేల్ జయంతిని పురస్క రించుకొని జాతీయ ఐక్యత దినోత్సవ సందర్భంగా టూ కే రన్ కార్యక్రమాన్ని నిర్వాహించడానికి అన్ని ఏర్పాట్లు చేయగా ఈ కార్య క్రమానికి సిఐ సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని సర్కిల్ ఆఫీస్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, యువత స్థానిక ప్రజలతో కలిసి టూ కే రన్ కార్యక్రమాన్ని నిర్వ హించారు.అనంతరం ఎస్సై డి. చంద్రశేఖర్ తో కలిసి సిఐ సంతోష్ కుమార్ మాట్లాడు తూ!జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా టు కే రన్ కార్యక్రమం నిర్వహించా రు.ఈ కార్యక్రమం ప్రతి సంవత్స రం అక్టోబర్ 31న జాతీయ ఐక్య త దినోత్సవంగా జరుపుకుంటా మని తెలిపారు. భారతదేశ తొలి హోం మంత్రి అయిన సర్దార్ వల్ల భాయ్ పటేల్ జయంతి ముఖ్య ఉద్దేశం దేశఐక్యత,సమగ్రత, సఖ్యత అనే విలువలను ప్రజల్లో నాటడమేనని అన్నారు.భారత దేశపు ఇనుపమనిషి, దేశ తొలి హోం మంత్రి అయిన సర్దార్ వల్ల భభాయ్




పటేల్ భారత స్వాతం త్ర్యం అనంతరం 560కు పైగా సంస్థానాలను భారతదేశంలో విలీనంచేసి దేశఐక్యతకు పునాది వేసి పాటుపడాలని అన్నారు.దేశ సమగ్రత, సామాజిక సఖ్యతను బలపరుస్తాయని అన్నారు.ప్రతి పౌరుడు దేశ ఐక్యత,సమగ్రత పట్ల కట్టుబడి ఉండాలని పిలుపు నిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలైన ఐక్యత, సమగ్రత పట్ల నిబద్ధతతో కొనసాగాలని ప్రతిజ్ఞ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో యువత,ప్రజలు,సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# భారత ప్రజాతంత్ర యువజన సమైక్య(డి.వై.ఎఫ్.ఐ) 46 ఆవి ర్భావ దినోత్సవ వేడుకలు

**ఘనంగా నిర్వహించిన డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గేడం టీకానంద్**

**సిర్పూర్ (టి) నవంబర్ 01, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ 46వ ఆవిర్భావ దినోత్సవాన్ని వేడుకలను ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ వేడుకలను పురస్క రించుకొని పతాక ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ! డివైఎఫ్ఐ దినోత్సవ ఆవిర్భావ వేడుకలను నిర్వహించడం సంతో షకరంగాఉందని అన్నారు.భారత దేశం ఏర్పడి సంవత్సరాలు గడి చిన దేశ దుర్మార్గ పాలకుల దేశా న్ని నాశనం చేస్తున్నారని అన్నా రు. 5జి సాంకేతిక, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(%ూ×%) చంద్రుడిపై మనిషి కాలు మోపుతున్న కాలంలో కూడా బీజేపీ ప్రజలను మూఢ నమ్మకాల ఊబిలోకి నెడుతోందని, దేశ ప్రజలు బీజేపీ, ఆర్.ఎస్.ఎస్ దళిత, గిరిజన, బహుజన వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని, వాస్తవాలని దాచి ప్రజలను కులం మతం మత్తులో ముంచే ప్రయత్నం చేస్తున్న బీజేపీ ఆర్.ఎస్.ఎస్ విధానాలని ప్రజలు తీవ్రంగా ప్రతిఘ టించాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా భగత్ సింగ్ ఆశయాలతో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి.వై.ఎఫ్.ఐ) ఏర్పడి నేటికి 46 సంవత్సరాలు గడుస్తున్నదని, ఎందరో అమరుల త్యాగమే భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య పతాకమే నిలువెత్తు గర్వంగా ఎగురుతున్నదని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ అన్నారు.అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతను కేవలం ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయి తప్ప ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పించడం లో విఫలం అయ్యాయని దుయ్య బట్టారు. అలాగే బీజేపీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఆ విషయమే మర్చిపోయిందని ఉన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నియామకాలు చేస్తానని చెయ్యడం లేదన్నారు. ఇలాంటి పాలకులు ప్రజలను మోసం చేసి, అభివృద్ధి లేని చోట మసిపూసి మారేడుకాయ లాగ అభివృద్ధిని చూపించే ప్రభుత్వ ప్రయత్నాన్ని ప్రజలు నిశ్శబ్దంగా గమనిస్తున్నా రని అన్నారు.ఈ బూర్జువా రాజ కీయ పార్టీలు ఎన్నికల సమయం లో తప్ప మరో సందర్భంలో ప్రజ లను గుర్తించరని, కనుక ఇలాంటి వాళ్ళకి ఎన్నికల సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారని అన్నా రు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరి సతీష్, చాపిడి పురుషోత్తం, దుర్గం నిఖిల్, జిల్లా కమిటీ సభ్యులు చల్లూరి వంశీ, చాపిలే శివ,నాయకులు లచ్చు, చిన్ను, లక్ష్మణ్, కృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజల వజ్రాయుధం- సమాచార హక్కు చట్టం



**కాగజ్ నగర్ రూరల్: నవంబర్ 1 (ప్రజా జ్యోతి):** సమాచార హక్కు రక్షణ చట్టం 2005 (ఆర్.టి.ఐ) ప్రజాస్వామ్యంలో ప్రజలకు లభించిన అత్యంత శక్తివంతమైన సాధనం అని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 కొమురం భీం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగరి ప్రవీణ్ పేర్కొన్నారు. అయితే, ఈ చట్టాన్ని అమలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేపుతోందని ఆయన అన్నారు. ప్రవీణ్ మాట్లాడుతూ, ప్రజలు కోరిన సమాచారాన్ని సకాలంలో, సంపూర్ణంగా అందించడం ప్రతి అధికారికి చట్టబద్ధమైన బాధ్యత. కానీ కొంతమంది అధికారులు సమాచారాన్ని ఉద్దేశపూర్వకంగా దాచిపెడుతూ, కేవలం నామ మాత్రపు సమాధానాలు ఇస్తున్నారు. ఇది చట్ట ఉల్లంఘనతో పాటు ప్రజల విశ్వాసానికి భంగం కలిగిస్తుంది, అని తీవ్రంగా హెచ్చరించారు. ప్రజలు కూడా ఆవేదన వ్యక్తం చేస్తూ, మేము దాఖలు చేసే ఆర్టీఐ దరఖాస్తులకు సరైన సమాధానాలు రావడం లేదు. అధికారులు తమ సొంత కోణంలో రాతపూర్వకంగా అసంపూర్ణ సమాచారం ఇస్తున్నారు దీనివల్ల మన హక్కులు అమలు కావడం లేదు అని ప్రజలు వాపోతున్నారు అని వారు తెలిపారు. ఈ పరిస్థితుల్లో సమాచార చట్టం పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకం దెబ్బతింటోందని ప్రవీణ్ అన్నారు. ప్రజాస్వామ్య బలపాటుకు సమాచార హక్కు చట్టం కీలకం. అధికారుల నిర్లక్ష్యం ఈ చట్టం ఉద్దేశ్యాన్నే దెబ్బతీస్తుంది.




# రోడ్డు భద్రతపై అవగాహన .

**దండేపల్లి, నవంబర్ 1(ప్రజాజ్యోతి):** రామగుండం కమిషనర్ ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్, ఏసీబీ ఆర్ ప్రకాష్, లక్సెట్టి పేట సిఐ రమణమూర్తి ఆధ్వర్యంలో,శనివారం దండేపల్లి మండలం మేదరి పేట కాకతీయ డిగ్రీ కళాశాలలో దండేపల్లి ఎస్సై తహసీనుద్దీన్ ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్రైవర్లు వాహనాన్ని బయటకు తీసే ముందు సరైన ధ్రువ పత్రాలు దగ్గర ఉంచుకోవాలని వాహనాల పై స్పీడ్ గా వెళ్లకూడదని అన్నారు. ఆటో డ్రైవర్లు వాహనం నడుపుతున్నప్పుడు మద్యం సేవించకూడదని ప్యాసింజర్ల ను ఇబ్బందులు పెడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. వాహనాలను ఓవర్ చెక్ చేసేటప్పుడు రెండు వైపులా చూసుకొని నెమ్మదిగా వెళ్లాలని సూచనలు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు ఇతర వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలిసులు మీ కోసం లో భాగంగా నోటు పుస్తకాల పంపిణీ......

**ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో...**

**చింతలమానేపల్లి:నవంబర్ 01,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని కౌటాల పోలీస్ స్టేషన్ పరిధిలో గల గుండాయిపేట్, గుడ్లబోరి, తుమ్మిడి హెట్టి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పోలీస్ మీ కోసంలో బాగంగా 1,500 నోట్‌బుక్స్ లను పంపిణీ చేయడం జరిగిందని, ఎస్,ఐ చంద్రశేఖర్ తెలిపారు. హెల్పింగ్ సొసైటీ ఫౌండేషన్ సహకారంతో నోటు పుస్తకాలను, ఫౌండేషన్ సభ్యులు విశ్వనాథ్, ఉమేష్, అఫ్జల్ అందించారు. విద్యా, ఆటలలో చురుకుగా పాల్గొనాలని,విద్యార్థులను ప్రోత్సహించారు. పోలీస్ శాఖ సమాజానికి సేవ చేయడం, గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో విద్యా పై ఆసక్తి పెంపొందించడం, మరియు ప్రజలతో పోలీసుల మధ్య అనుబంధాన్ని బలపరచడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. దీంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సేవా కార్యక్రమానికి సహకారం అందించిన సొసైటీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నేటి నుండి నవంబర్ 30 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు



**సిర్పూర్ (టి) నవంబర్ 1, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల దృష్ట్యా, ప్రశాంత వాతావరణ పరిస్థితుల ను మరింత సవ్యంగా కొనసా గించడానికి నవంబర్ 01 వ తేదీ నుండి నవంబర్ 30 వ తేది వరకు జిల్లా అంతటా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఒక ప్రకటన లో తెలిపారు.30 పోలీస్ యాక్ట్- 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి/ఎఎస్పీ లేదా ఆపై పోలీస్ ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, బహిరంగ సభలు, తదితర ప్రజలు గుమి కూడి ఉండేవిధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు.నిషేధిత ఆయుధాలు, దురుద్దేశంతో నేరాలకు ఉసి గొలిపే ఎటువంటి ఆయుధాలు కల్గిఉండరాదని ఉన్నారు.ప్రజా జనజీవనానికి ఇబ్బంది, చిరాకు కల్గించేందుకు దారితీసే ఇబ్బందికర ప్రజా సమా వేశాలు,జన సమూహం అలాం టివి పూర్తిగా నిషేధం అన్నారు. చట్టపరమైన జారీచేసిన ఆదేశా లను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం శిక్షార్హులు అవుతారని సూచిం చారు.నిషేధంలో ఉన్న నిబంధ నలను తప్పనిసరిగా అందరూ పాటించాలన్నారు.ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులు తీసుకోవాలని సూచించారు.30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున ఎటువంటి అనుమతులు లేని ర్యాలీలు నిర్వహించిన వారిపై కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ఈ నెల 3న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై సమన్వయ సమావేశం

**సిర్పూర్ (టి)నవంబర్ 1, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయస్థాన భవనంలో ఈ నెల 3తేదీన ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణపై పోలీ స్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహిం చడంజరుగు తుందని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి, జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ చైర్మన్ ఎం.వి, రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.రాజీ మార్గ మే, రాజమార్గం ద్వారా కేసుల పరిష్కారం కోసం ఈ నెల 15వ తేదీన తలపెట్టిన ప్రత్యేక లోక అదాలత్ నిర్వహణపై ఈ నెల 3వ తేదీసాయంత్రం 5 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయ స్థాన భవనంలో పోలీసు శాఖ అధికారు లతో సమన్వయ సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎం.వి.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక లోక అదాలత్ ద్వారా క్రిమినల్, సివిల్, ప్రీ లిటిగేషన్, విద్యుత్, బ్యాంకింగ్, భూములు, వివాహ, కుటుంబ కలహాలు, మోటారు వాహనాల ప్రమాదాలు, ఎన్. ఐ. యాక్ట్, చిట్ ఫండ్స్, చెక్ బౌన్స్, ఇతర కాంపౌండబుల్ కేసులను ప్రత్యేక లోక అదాలత్ లో రాజీమార్గం ద్వారా పరిష్కరించడం జరుగు తుందని తెలిపారు. సమన్వయ సమావేశానికి సంబంధిత పోలీసుశాఖ అధికారులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## కుంటాలలో కోతుల బెడద నుండి పంటను కాపాడాలని సి.సి.ఎఫ్ %డ% డి.ఎఫ్.ఓ గారికి రైతుల వినతి.

**కుంటాల , నవంబర్ 01(ప్రజా జ్యోతి):** కుంటాల మండల కేంద్రంలోని పంటపోలాలలో కోతులబెడద గ్రామంలోని పంట చెల్లలో సుమారుగా 1000 (వెయ్యి) కోతులు ఉన్నాయి. ఇవి నెలరోజులుగా పడి పంట చెల్లను పూర్తిగా ధ్వంసం చెస్తున్నాయి. పత్తి పంట కాయలను తీనేసి చెట్లను ధ్వంసం చెస్తున్నాయి. వీటివల్ల రైతుల పంటలు పూర్తిగా నష్టపోతున్నారు. అదేవిధంగా రైతులు తిండితిప్పలు మానేసి చెళ్లలోనే రైతులు కాపలగా ఉంటున్నారు. వీటి ధ్వంసం వల్ల చిన్న, సన్నకారు,కౌలు రైతులు పూర్తిగా నష్టపోతున్నారు. రబిలో వేసే మొక్కజొన్న పంటలను వేయడానికి రైతులు భయపడుతున్నారు. అదేవిధంగా పంటలనే కాకుండా, రైతుల మీదపడి గాయపరుస్తున్నాయి. కావున ఇట్టి కోతులను పట్టుకొని పునారావాస కేంద్రాలకు తరలించి రైతులను ఆదుకోవాలని ప్రాధేయపడుతు రైతులు వినతి పత్రం అందజేశారు.

# శ్రీ అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి పునఃప్రతిష్ఠ ఏర్పాట్లను పరిశీలించిన డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు

**సారంగాపూర్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి):** నిర్మల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి పునః ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం కోసం పెద్ద ఎత్తున జరుగుతున్న ఏర్పాట్లను నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ నవంబర్ 3వ తేదీ సోమవారం నుండి నవంబర్ 7వ తేదీ శుక్రవారం వరకు వేద పండితుల ఆధ్వర్యంలో జరగనున్న శ్రీశ్రీశ్రీ అడెల్లి మహా పోచమ్మ పునఃప్రతిష్ఠ మహోత్సవంలో మండలంలోని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగమైన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అమ్మవారి దయతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు, నిర్మల్ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.



అమ్మవారి కృపతో ఈ మహోత్సవం దిగ్విజయంగా పూర్తవ్వాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, అబ్దుల్ హాది, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోల్లోజి నర్సయ్య, మాజీ ఎంపీపీ అట్లా మహిపాల్ రెడ్డి, దశరథ్, రాజేశ్వర్, అయిర నారాయణరెడ్డి, కోర్వ నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల సందర్భంగా ఖానాపూర్ లో ఘనంగా గంగ హారతి

**ఖానాపూర్ నవంబర్ 1 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణం లొని పద్మావతి నగర్ లో గల శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవాలయ బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా ఖానాపూర్ హిందూ ఉత్సవ సమితి ఆద్వర్యములో ప్రతి సంవత్సరం జరుపుకునే గంగా హారతి శ్రీమాన్ చక్రపాణి నరసింహ మూర్తి ,నిమ్మగడ్డ సందీప్ శర్మ ఖానాపూర్ హిందూ ఉత్సవ సమితి,వ్యవస్తాపక అల్లాడి వెంకటేశ్వర్లు మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ బిసి రమేష్ మహాజన్ జితేందర్ ప్రధాన కార్యదర్శి శెట్టి శ్యామ్ మోహన్ రావు ఉపాధ్యక్షులు గౌరికర్ రాజు ప్రచార కార్యదర్శి చింతామణి శ్రీనివాస కృష్ణ స్వామి వీడిసి పెద్దలు బిసి రాజన్న సింగు ప్రవీణ్ వేంకటేశ్వర స్వామి దేవస్థానం



కమిటీ అధ్యక్షులు అడ్డకట్ల రాజన్న నిమ్మల రమేష్,కావాలి సంతోష్ రాజేశ్వర్, డాక్టర్ రాము లక్ష్మణ్ తదితరులు

# బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు తహాశీల్దార్ కు వినతిపత్రం

**ఖానాపూర్ నవంబర్ 1( ప్రజా జ్యోతి ):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలసందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాకిస్థాన్ కి మద్దతుగా దేశాన్ని కించపరిచేలా మాట్లాడినందుకు నిరసనగా ఖానాపూర్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ సుజాతకు వినతిపత్రం సమర్పించారు దేశ ప్రజలకు సైనికులకు సమాజానికి క్షమాపణలు చెప్పాలంటు భారతదేశ గౌరవాన్ని సైనికుల సాహసాలను కించపరిచే విదంగా మాట్లాడిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి నల్ల రవీందర్ రెడ్డి బీజేపీ మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ పట్టణ ప్రధానకార్యదర్శిలు దాసరి శ్రీనివాస్ ,కొండవేణి రమేష్



బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు పొల్సాని అనీల్ రావు ఎనగందుల నారాయణ బుర్ర రమేష్ ఇనుముల స్వామి అసం సాయికృష్ణ ఎలిగేటి వెంకటేష్ బత్తుల నారాయణ మండల నాయకులు పన్నెల సురేష్ పంజాల శివ ఆడిదెల మహేష్ కట్ట ప్రభాకర్ ఐనవేని నరేష్,రామగిరి రాజు మల్లేష్ రాజేందర్ రాజన్న శంకర్ తదితరులుపాల్గొన్నారు

# జిల్లా ఇంఛార్జి విద్యాశాఖ అధి కారిగా అడిషనల్ లోకల్ బాడీ కలెక్టర్ రాజేశ్వర్

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 1 (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి వి ద్యాశాఖ అధికారిగా రాజేశ్వర్ ను నియమిస్తూ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాలు జారీ చే శారు. ప్రస్తుతం జిల్లా ఇంఛార్జి విద్యాశాఖ అధికారిగా కొన సా గుతున్న సమగ్ర గిరిజనాభి వృ ద్ధి సంస్థ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధి కారిని కుష్బూ గుప్తా దీర్ఘకాలిక సెలవు పై వెళుతున్నారు. ఈ నెల 4 నుంచి వచ్చే ఏడాది 20 26 మే 3 వి తేదీ వరకుకుష్బూ గుప్తా మేటర్నిటీ సెలవు పై వె ళ్ళ నున్నారు. ఈ మేరకు ఆమె స్థానంలో ఇంచార్జీ జిల్లా విద్యా శాఖ అధికారిగా అదిలాబాద్ అడిషనల్ లోకల్ బాడీ కలెక్టర్ గా పనిచేస్తున్న రాజేశ్వర్ ను జి ల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికా రిగా నియమిస్తూ శనివారం జి ల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాలు జారీ చేశారు.



# మాజీ మంత్రి హరీష్ రావు ని పరామర్శించిన ఎంపీ నగేష్





**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 1, (ప్రజా జ్యోతి):** మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తండ్రి కీ. శే. తన్నీరు సత్యనారాయణ రావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో శనివారం అదిలా బాద్ పార్లమెంట్ సభ్యులు గో డం నగేష్ హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి హరీష్ రావు ని పరామర్శించారు. ముందుగా సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అ నంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్య క్తం చేశారు. అనంతరం కు టుంబ సభ్యులతో పాటు హరీ ష్ రావుని పరామర్శించారు.

### రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలాదేవి

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మె ల్యే తన్నీరు హరీశ్ రావు తం డ్రి సత్యనారాయణరావు, ఇటీ వల మృతి చెందిన విషయం తెలిసిందే. రాష్ట్ర ఎస్సి,ఎస్టీ, క మీషన్ సభ్యురాలు కుద్రం నీ లాదేవి, రాష్ట్ర మహిళ కమిష న్ సభ్యురాలు కుంరం ఈశ్వరి బాయి లు శనివారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే త న్నీరు హరీష్ రావుని పరామర్శించారు. హైదరాబాద్ లోని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు నివాసంలో సత్యనారాయణ రావు చిత్రప టానికి పూలమాలలు వేసి ని వాళులర్పించారు. వీరి వెంట బిఆర్ఎస్ నాయకులు సర్వే సోంబాయి,పెందూర్ లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నా రు.



# 50 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరిన పీచర ఎంపీటీసీ బుర్రి భూమన్న



**లక్ష్మణ చాంద, నవంబర్ 1 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని పీచర గ్రామ మాజీ ఎంపీటీసీ బుర్రి భూమన్న బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం రోజున నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సమక్షంలో 50 మంది గ్రామ యువకులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నానని బుర్రి భూమన్న అన్నారు.శ్రీహరి రావు మాట్లాడుతూ ాారాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరుతు నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే పథకాలను మరింత ప్రజల్లోకి తీసుకెల్లి ప్రతి పేద కుటుంబాల వరకు పార్టీ పథకాలను చేరవేయాలని అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం గృహ లక్ష్మీ పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తుందని ప్రతి గ్రామంలో ఇల్లు లేని పేదలకు ఉచితంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇచ్చి పేదవాడి పక్షాన నిలుస్తుందని అన్నారు. వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలకు పెన్షన్ పెంపు, రైతులకు 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేసి రైతు పక్షపాతి ప్రభుత్వం అని నిరూపించుకుందన్నారు. ధనుకులే కాదు పేదవారు కూడా ఆత్మగౌరంతో సన్నబియ్యం తినాలని ఉచిత సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టి పేదల కళ్లలో ఆనందం చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వద్నాల రాజేశ్వర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొండ్రు నరేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి, మాజీ డైరెక్టర్ గురాల లింగారెడ్డి, ఆత్మ డైరెక్టర్ కిరణ్ ఠాగూర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంటాక్ట్ పద్ధతిన "భవిత కేంద్రం "లో ఆయా ఉద్యోగంకై దరఖాస్తుల ఆహ్వానం.

**బజార్ హత్నూర్, నవంబర్ 1(ప్రజా జ్యోతి ):** బజార్ హత్నూర్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల బాలబాలికల కోసం కొనసాగుతున్న "భవిత కేంద్రం "లో ఆయా ఉద్యోగం ఒకటి కాలి ఉందని బజార్ హత్నూర్ మండల విద్యా వనరుల కేంద్రం అధికారి బి. రాంకిషన్ శనివారం రోజు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ ఉద్యోగం కాంటాక్ట్ ప్రాతిపదికన ఉంటుందని అన్నారు. 10 వ తరగతి ఉత్తీర్ణులై ఉండి, 20 నుంచి 36 సంవత్సరాల మధ్య వయస్సుగలమహిళాఅభ్యర్థులకు మాత్రమే అవకాశం ఉందని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు వారి ఆధార్ కార్డు, పదవ తరగతి మార్కుల మెమోరాండం, బ్యాంకు ఖాతా పుస్తకంల నిజప్రతులు, ఇటీవల దిగిన రెండు పాస్ ఫొటో సైజ్ ఫొటో లతో వచ్చి స్థానిక ఎంఈఓ కార్యాలయంలో అందజేయా లని తెలిపారు. ఈ దరఖాస్తు లను ఈ నెల 10 వ తేదిన, ఆలోగా కార్యాలయంలో ఇవ్వాలని తెలిపారు. ఈ సందర్భంగా బజార్ హత్నూర్ ఉన్నత పాఠశాల ప్రధాన ఆచార్యులు జే. భూమన్న కూడా ఉన్నారు.



# లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణానికి ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు ఆలయ కమిటీ ఆహ్వానం

**ఖానాపూర్ నవంబర్ 1( ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణ కేంద్రంలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా ఆదివారం జరిగే స్వామివారి కళ్యాణానికి పాల్గొనవలసిందిగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ను ఆలయ కమిటీ కోరింది ఈ మేరకు శనివారం క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు అడ్లగట్ల రాజన్న పండితులు ఆలయ అర్చకులు నరసింహమూర్తి ఆలయ కమిటీ సభ్యులు నడిమట్ల రమేష్ రామ్ లక్ష్మణ్ రామ్ భీమేశ్వర్ లు కలసి అందజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూషణ్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం పార్టీ మండల పట్టణ అధ్యక్షులు దొరికిన దయానంద్ నిమ్మల రమేష్ జన్నారం శంకర్ జంగిల్ శంకర్ నయీమ్ పట్టణ మైనార్టీ అధ్యక్షులు షౌకత్ పాషా తదితరులు పాల్గొన్నారు

# ఎంబీబిఎస్ లో సీటు తెచ్చుకొన్న చందునాయక్ తండావాసికి పలువురి అభినందనలు.



**బజార్ హత్నూర్, నవంబర్ 1(ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలంలో ని చందు నాయక్ తండా యువకుడు పడ్వాల్ ధీరజ్ ఇటీవల వెలువడిన ఫలితాలలో యం బి బి యస్ చదువుటకు సీట్ సాధించారు. ఈ సందర్భంగా శనివారం రోజు గ్రామనికి పేరు తెచ్చిన కారణంగా యువకుడికి గ్రామస్తులు పూలమాలతో ఘన స్వాగతం పలికారు. కుటుంబసభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. పడ్వాల్ దిరజ్ తండ్రి పడ్వాల్ ప్రకాష్ తల్లి పడ్వాల్ దుర్పత బాయిలు కష్టపడి వ్యవసాయం పనులు చేసుకుంటూ కొడుకునుమంచిగాచదివించారు. ఎల్ కే జి నుంచిపదవ తరగతి వరకు ఇచ్చోడలో చదివారు.సిద్దిపేట జిల్లా సురభి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కళాశాలలోచదివించారు. పడ్వాల్ దిరజ్ చదువులో కష్టపడి మంచి ఫలితం సాధించారని ఆయన కుటుంబ సభ్యులు,పలువురు గ్రామ స్తులు అభినందనలు తెలిపారు.

# తెలంగాణ మాజీ మంత్రి తన్నీర్ హరీష్ రావుని పరామర్శించిన బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్.



**బజార్ హత్నూర్, నవంబర్ 1(ప్రజా జ్యోతి)::** తెలంగాణ మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్య నారాయణ రావు ఇటీవల స్వర్గస్థు లయిన సందర్భంగా శనివారం రోజు బోథ్ మండలం మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ హైదరాబాద్ లోని ఆయన ఇంటికివెళ్లిమంత్రినిపరామర్శించారు. హరిష్ రావ్తండ్రి చిత్రపటానికిపూలతో పుష్పాంజలిఘటించినివాళులుఅర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# విభిన్న నేరాలకు పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తున్న కేటు గాళ్ల నిజస్వరూపం బట్టబయలు

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 1, (ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రామచంద్రపురం తండా కు చెందిన మాలోత్ మంజి ఏ కృష్ణవేణి, బుక్య గణేష్, రూపవత్ శ్రావణ్ కు మార్, ఓ మైనర్ బాలుడు, విభిన్న నేరాలకు పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తున్న కేటు గాళ్ల నిజస్వరూపం పోలీసులు కట్టబయలు చేశారు. శనివారం స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టే షన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆదిలాబాద్ డి ఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి మాట్లా డుతూ రెండు రోజుల క్రితం ఆ దిలాబాద్ ఒకటో పట్టణ పోలీ స్ స్టేషన్ లో రిమాండ్ చేయబ డిన అంతర్రాష్ట్ర మోసగాళ్ళ ముఠా సభ్యుల దర్యాప్తు లో కీ లక విషయాలు వెలుగులోకి వ చ్చాయని తెలుపారు. మోస గాళ్లు అమ్మాయిల గొంతు మా ర్చి ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో బాధితులు లక్ష్మీకాంత వద్ద 8 లక్షల రూపా యలు మోసం చేస్తే కేసు నమో దు చేసి విచారణ చేపట్టడం జ రిగిందని, విచారణలో పలు చేదు నిజాలు బయటపడ్డాయి అని పేర్కొన్నారు. నిజాంపేట్ మెదక్ జిల్లా లో సంతోష్ వద్ద నుండి 48000 అమ్మాయిల గొంతుతో మోసం చేయడం జ రిగిందని. క్రైం నం 65/2025, 318 (4) బిఎన్ ఎస్, సెక్షన్ 66-డి ఐటి యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నింది తులు మోసపూరితమైన మా య మాటలతో అమ్మాయిల పేరుతో కామారెడ్డి జిల్లా లింగం పేట లో రాములు అనే వ్యక్తి ద గ్గర నుండి ఒక లక్ష ఎనిమిది వే ల రూపాయలను మోసం చే యగా. క్రైం నం




90/2025 యు/ సెక్షన్ 318 (4) బిఎన్ ఎస్ %ఆ% సెక్షన్ 66 (సి) ఐటి యాక్ట్ కింద కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొ న్నారు. కర్ణాటక రాష్ట్రం బెంగ ళూరు లో మాయమాటలతో ఒకరిని మోసం చేయడం జరి గిందని, ఫ్లిప్ కార్ట్ లో కొనుగో లు చేసిన వస్తువులతో ఆన్లైన్ లో సమస్యలు పరిష్కరిస్తాం అని వీడియో కాల్ ద్వారా మం త్ర గాని వేషధారణలో పశువు ల ఎముకలతో ఆన్లైన్ లో నకి లీ క్షుద్ర పూజలు చేస్తూ పలు వురిని మోసం చేయడం జరి గిందని తెలిపారు. ఆన్ లైన్ లో అమ్మాయిల ఫోటోలతో మ్యారేజ్ బ్యూరో అంటూ సహ జీవనం పేరుతో పలువురుని మోసం చేయడం జరిగిందని తెలిపారు. మోసం చేసిన డ బ్బులతో జల్సాలకు అలవా టు పడి ఖరీదైన ఐఫోన్, బైక్ లను కొనుగోలు చేయడం జరి గిందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆదిలాబాద్ ఒకటో ప ట్టణ సిఐ బి సునీల్ కుమార్, డబ్ల్యూపీఎస్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ఐటి కోర్ ఎస్సై గోపి కృష్ణ, ఎస్సై రమ్య, ఏఎస్ఐ గో కుల్ సిబ్బంది తదితరులు పా ల్గొన్నారు.

# ప్రయాణికులను మోసం చేస్తున్న నిందితుడి అరెస్ట్

- నిందితుడిపై ఇదివరకే పట్టణం లో రౌడీషీట్ నమోదు
- నిందితుడికి వాహనం అద్దెకు ఇచ్చిన వాహనం స్వాధీనం
- వివరాలను వెల్లడించిన ఆది లాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి
- హెూటల్ కి తీసుకువెళ్తానని నిర్మల్ ఖానాపూర్ వద్ద వదిలి న నిందితుడు

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 1, (ప్రజా జ్యోతి):** వాహన యజమానులు నింది తులకు, నేరస్తులకు వాహనా లకు అద్దెకు ఇస్తే వారు చేసే నే రాలకు వాహనం స్వాధీనం అ వుతుందని సూచనలు సలహా లు ఇచ్చారు. ఫిర్యాదుదారు డు సర్దర్ విక్ర మిత్ సింగ్ (32) హార్వెస్టర్ పార్మెన్, పంజాబ్ రాష్ట్రంలోని మరదన్ లోని సం గ్రూర్ గ్రామం, ఇప్పుడు ఆదిలా బాద్ లాడ్జిలో ఉంటున్నాడు. గత 21 న రాత్రి 23-30 గంట లకు భోజనం చేయడానికి లా డ్జ్ నుండి బయలుదేరాడు, ఇ ద్దరు వ్యక్తులు తనను చూసి, ఆటోలో వచ్చి, ఎక్కడికి వెళ్ళా లో అడిగారు, దానిపై అతను భోజనం చేయడానికి అని వారి కి సమాధానం ఇచ్చాడు. ఇంత లో వ్యక్తులు అతన్ని నమ్మించా రు. హైవే రోడ్డులో మంచి ఆహా రం అందుబాటులో ఉందని, ఆటో %ఎ . చీశీ ు+ 01ు%1 288 లో తమతో పాటు తీసుకెళ్లా రు. అప్పుడు ఒక వ్యక్తి అతని దగ్గర కూర్చుని డీజిల్ కోసం శ్రీ నివాస పెట్రోల్ పంప్ వద్ద ఆటో ను ఆపి, డబ్బులు చెల్లింపు చే యమని చెప్పాడు. అతను చె ల్లింపు చేస్తున్నప్పుడు వ్యక్తి త న ఫోన్ పే పాస్వర్డ్ చూసినా డు. అక్కడ నుండి వెళ్ళిన త రువాత నేరడిగొండ సమీపం లో అతనికి ఎక్కువగా మద్యం త్రాగించారు. తర్వాత అతని వద్ద నుండి డబ్బులు, ఫోన్ తీ సుకుని నిర్జీవ ప్రదేశంలో వదిలి వెళ్ళారు. గత 22 న సుమారు 7బి30 గంటలకు అతను నిర్జన ప్రదేశంలో ఉన్నాడు. అక్కడ నుండి అతను వెళ్లి కొంతమం ది వ్యక్తులను చూశాడు. వారు ఆదిలాబాద్ నుండి ఖానాపూర్ ప్రాంతంలో ఉన్నారని వారికి చె ప్పారు. వెంటనే కొంత మంది వ్యక్తులతో ఫోన్ చేసి డబ్బు తీ సుకుని గత 22.న మధ్యా హ్నం 12:30 గంటలకు బస్సు లో ఖానాపూర్, నిర్మల్ మీదు గా ఆదిలాబాద్ కు తిరిగి వ చ్చాడు. వ్యక్తులు నికర నగదు రూ.50,000/- అతని ప్యాకెట్. నుండి అతని



ఒప్పో రెనో 13 ప్రొ ఫోన్ దాని సిమ్ నెం. 6283 623332, మొబైల్ను దొంగిలిం చాడని చెప్పాడు. ఆ తరువా త, అతను తన ఖాతాను తని ఖీ చేసాడు, అందులో రూ.46, 000/- ఇతర అకౌంట్ కి ట్రా న్స్ఫర్ చేయడం జరిగింది. 28 వ తారీకున ఉదయం 2 టౌన్ సిఐ తన సిబ్బంది తో కలిసి బ స్సాండ్ ఏరియా లో వెహికలే చెకింగ్ చేయుచుండగా నింది తులు ఇద్దరు మళ్ళీ ఆదేవిదం గా నేరం చేయడానికి వచ్చి దొ రికిపోయారు. రాథోడ్ యువ రాజ్ డ్రైవర్, ఆదిలాబాద్ గ్రా మీణ మండలం చిద్దారి ఖానా పూర్ గ్రామం. జాదవ్ కిరణ్ రమేష్, వయస్సు: 28 సంవ త్సరాలు, కులం: లంబాడా, ఎక్క: కూలీ, ఆదిలాబాద్ గ్రా మీణ మండలం చిద్దారిఖానా పూర్ గ్రామం. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగ రాజు, వన్టౌన్ సీఐ బి సునీల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ అరెస్ట్ అయి న వారిలో రాథోడ్ యువ రాజ్ డ్రైవర్, ఆదిలాబాద్ గ్రామీణ మండలం చిద్దారి ఖానాపూర్ లు ఉన్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభిన వ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**కడెం,నవంబర్ 1(ప్రజా జ్యోతి):** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యే యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మండలంలోని లక్ష్మీసాగర్ గ్రా మంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొ నుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ వరి ధా న్యం కొనుగోలు ప్రక్రియను పక డ్బందీగా నిర్వహించాలని పే ర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువం టి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అనంతరం కడెం మండలంలోని చిన్న బె ల్లాల్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకు స్థాపన చేశారు. ముందుగా శి లాఫలకాన్ని ఆవిష్కరించి, ని ర్మాణ పనులను కలెక్టర్, ఎమ్మె ల్యే ప్రారంభించారు. ఈ వేర్వే రు కార్యక్రమాల్లో అదనపు కలె క్టర్ కిషోర్ కుమార్, తహసిల్దా ర్ ప్రభాకర్, డిపిఓ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ భూ షణ్, పిఏసిఎస్ చైర్మన్ రమేష్, సతీశ్ రెడ్డి, ముడికే మల్లేశ్, ఆ కుల లచ్చన్న, తరి శంకర్ తది తరులు పాల్గొన్నారు.

# ఆధార్ సవరణ ఇంటిగ్రేటెడ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 1, (ప్రజా జ్యోతి)::** జిల్లాలో ఆధార్ సవరణకు సంబంధించి ఏర్పాటు చేయ నున్న ఇంటిగ్రేటెడ్ క్యాంపులను విద్యార్థులు, తల్లిదండ్రులు పూ ర్తి స్థాయిలో సద్వినియోగం చే సుకోవాలని జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా సూచించారు. శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరె న్స్ ద్వారా తలమడుగు, తాం సి, బీంపూర్, బోరజ్, జైనథ్, సాత్నాల మండలాలకు చెంది న తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల విద్యాధికారులు, ప్ర ధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 6వ తే దీ నుంచి జిల్లాలో ఆధార్ సవ రణ ఇంటిగ్రేటెడ్ క్యాంపులు ప్రారంభమవుతాయని తెలి పారు. విద్యార్థుల ఆధార్ వివ రాల్లో తప్పుడు సమాచారం ఉన్నచో, వాటిని సరిచేసుకు నేందుకు ఈ అవకాశాన్ని విని యోగించుకోవాలని సూచిం చారు. ప్రధానోపాధ్యాయులు ముందుగానే విద్యార్థుల ఆధా ర్ వివరాలను పరిశీలించి, సవ రణ అవసరమైతే ఆ వివరాల ను క్యాంప్కు తీసుకురావాలని ఆదేశించారు. క్యాంపులు నిర్వ హించబోయే పాఠశాలల్లో అవ సరమైన అన్ని సదుపాయాలు ముందుగానే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదే శించారు. ఈ సమావేశంలో ఆర్డీవో స్రవంతి, డిపిఓ రమేష్, ఈ డి ఎం రవి, అధికారులు ర ఘు,రమణ తదితరులతో పా టు ప్రధానోపాధ్యాయులు, ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**నేటి నుంచి ఫీజు చెల్లింపు ప్రారంభం**

**ఆంగ్లం ప్రాక్టికల్స్‌కు రూ.100 అదనపు రుసుం**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 1 (ప్రజా జ్యోతి):** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష లు ఫిబ్రవరి 25 తేదీ నుంచి మొదలుకానున్నాయి. 25న ప్రథమ సంవత్సరం, 26వ తేదీ న ద్వితీయ సంవత్సరం పరీక్ష లు ప్రారంభమవుతాయి. సబ్జెక్టుల వారీగా పరీక్షల కాలపట్టి కను ఇంటర్‌బోర్డు శుక్రవారం విడుదల చేసింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రాత పరీ క్షలు నిర్వహిస్తారు. ప్రయోగ పరీక్షలు ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 21 వరకు..ప్రతిరోజూ రెండు షిఫ్టుల్లో జరుగుతాయి. ఉదయం 9-12, మధ్యాహ్నం 2-5 గంటల వరకు ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు. ఆంగ్లంలో ప్రాక్టి కల్స్(20 మార్కులకు) ఫస్టి యర్ విద్యార్థులకు జనవరి 21న, సెకండియర్‌కు 22న జ రుగుతాయి. ప్రథమ ఏడాది వి ద్యార్థులకు జనవరి 24వ తేదీ న పర్యావరణ విద్య పరీక్ష ని ర్వహిస్తామని కృష్ణ ఆదిత్య తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ ప్రథమ, ద్వితీయ కలిపి సుమారు 9.50 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయ నున్నారు.విద్యార్థులు ఆలస్య రుసుం లేకుండా నవంబరు 1 నుంచి 14వ తేదీ వరకు పరీ క్షల ఫీజు చెల్లించవచ్చు.

**ఇదీ కాలపట్టిక**

| తేదీ | ఫస్టియర్ | తేదీ | సెకండియర్ |
|---|---|---|---|
| ఫిబ్రవరి 25 | ద్వితీయ భాష | 26 | ద్వితీయ భాష |
| 27వ తేదీ | ఆంగ్లం | 28 | ఆంగ్లం |
| మార్చి 2 | గణితం-1ఏ వృక్షశాస్త్రం పొలిటికల్ సైన్స్ | మార్చి 3 | గణితం- 2ఏ వృక్షశాస్త్రం పొలిటికల్ సైన్స్ |
| 5 | గణితం- 1బి జంతుశాస్త్రం చరిత్ర | 6 | గణితం- 2బి జంతుశాస్త్రం చరిత్ర |
| 9 | భౌతికశాస్త్రం ఆర్థికశాస్త్రం | 10 | భౌతికశాస్త్రం ఆర్థికశాస్త్రం |
| 12 | రసాయనశాస్త్రం కామర్స్ | 13 | రసాయనశాస్త్రం కామర్స్ |
| 14 | పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ బ్రిడ్జి కోర్సు గణితం | 16 | పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ బ్రిడ్జి కోర్సు గణితం |
| 17 | మోడ్రన్ లాంగ్వేజ్ జాగ్రఫీ | 18 | మోడ్రన్ లాంగ్వేజ్ జాగ్రఫీ |

# జిల్లాకు సివిల్ సర్వీసెస్ శిక్షణ బృందం

**ఘన స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్**



**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 1 (ప్రజా జ్యోతి):** ఆల్ ఇండియా సివిల్ సర్వీసె స్‌లోని శిక్షణ ఐఏఎస్, ఐ ఆర్ ఎస్, ఐపీఎస్, ఐఇఎస్, ఐ ఎస్ ఎస్ అధికారుల బృందం జిల్లా కు పర్యటనకు వచ్చింది. ఈ సందర్భంగా శనివారం కలెక్ట రేట్ సమావేశ మందిరంలో జి ల్లా కలెక్టర్ రాజర్షి షా, సంబం ధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యటనకు వచ్చిన 16 మంది శిక్షణ అధికారులకు స్వాగతం పలికి వారిని పరిచయం చేసుకున్నారు. నేరడిగొండ మండ లంలోని కుమారి గ్రామం, తాం సి మండలంలోని బండల నాగ పూర్, తలమడుగు మండలం లోని సుంకిడి గ్రామాల్లో మూ డు బృందాలుగా విభజించి ప ర్యటన నిర్వహించనున్నట్లు తెలిపారు. అదనంగా, ఆదిలా బాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో కూడా క్షేత్ర స్థాయి ప రిశీలన చేయనున్నారు. గ్రామీ ణ మౌలిక సదుపాయాలు, ఆ రోగ్యం, విద్య, పారిశుధ్యం, వ్య వసాయం, జీవనోపాధి తదిత ర అంశాలపై అధికారులు అ ధ్యాయనం చేయనున్నట్లు కలె క్టర్ వివరించారు. ఆదిలాబాద్ జిల్లా గురించి వివరిస్తూ, తెలం గాణ కశ్మీర్ గా పిలువబడే ఈ ప్రాంతంలో వివిధ మతాలు, కు లాల ప్రజలు సామరస్యంగా జీ విస్తున్నారని చెప్పారు. కొము రం భీమ్‌ను ఆదివాసీలు తమ ఆరాధ్య దైవంగా భావిస్తారని, పత్తి సాగు ప్రధానంగా జరుగు తున్న రైతు ఆధారిత జిల్లా అ ని తెలిపారు. జిల్లాలో అమల వుతున్న ముఖ్యమైన ప్రభుత్వ సంక్షేమ పథకాలైన ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ఆర్ ఓ ఎఫ్ ఆర్, రేషన్ కార్డులు తదితర ప థకాలపై శిక్షణ అధికారులకు వివరాలు అందజేశారు. క్షేత్ర ప ర్యటనకు సంబంధించి అన్ని ఏ ర్పాట్లు పూర్తయ్యాయని, పర్య టన ముగింపులో అధ్యాయన ఫలితాలపై సూచనలు ఇవ్వా లని అధికారులను కోరారు.ఈ సమావేశంలో అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, స్థా నిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, అదనపు ఎస్పీ కాజ ల్, శిక్షణ కలెక్టర్ సలోని చా బ్రా, ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి కోఆర్డినేటర్ స్వామి, తహసీ ల్దార్లు, ఎంపీడీఓలు, సంబంధి త శాఖల అధికారులు పాల్గొ న్నారు.







# పెంబి మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ,కలెక్టర్ అభిలాష అభినవ్

**ఖానాపూర్( పెంబి )నవంబర్ 1 (ప్రజా జ్యోతి )** పెంబి మండలంలోని నాగపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ప్రారంభించారు. అలాగే కొసగుట్ట గ్రామంలో గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అంతకుముందు సమీపంలో గల ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మంచి విద్యను అందించాలని తెలిపారు. విద్యతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని చెప్పారు. విద్యార్థులతో కథలు చదివిపించి, లెక్కలను చేయించారు. పూర్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. అంగన్వాడిలో చిన్నారులకు అన్ని వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, తహసిల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో రమేష్, ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూషణ్ స్వప్నిల్ రెడ్డి ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుంది

**ఖానాపూర్ నవంబరు 1( ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఆస్ట్రోనామీ ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేతో కలిసి ఆస్ట్రోనామీ ల్యాబ్ ను, రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ల్యాబ్ లో గల వస్తువులను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే విద్యార్థులందరికీ మంచి విద్య అందుతుందని అన్నారు. మస్కాపూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాల పరీక్ష ఫలితాలతో పాటు, అన్ని రంగాలలో ముందు నిలవడం సంతోషకరమైన విషయమని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించేలా జిల్లాలో పలు పాఠశాలల్లో ఆస్ట్రానమీ ల్యాబ్ లను ప్రారంభించామని అన్నారు. ఈ ల్యాబ్ ల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల పరిజ్ఞానం పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను గమనించి, వారి పిల్లల్ని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మరింత మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఆ దిశగా సన్నద్ధం చేయాలని వివరించారు. పాఠశాలలో ఆస్ట్రోనామీ ల్యాబ్ ప్రారంభించడంతోపాటు, కంప్యూటర్ ల్యాబ్, అటల్ థింకర్ ల్యాబ్, ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.